

'కొత్త'కొత్తగా..

కొత్తపేట అభివృద్ధి బాటలో పయనిస్తోంది. నకల నదుపాయాలు నమకూర్చుకుంది.

- 8లో



ఉద్దానంలో ఎలుగు..

ఉద్దానంలో ఎలుగు కలకలం రేపింది. వంకులూరులో రోడ్డుపై నంచరించింది.

- 8లో

వాహన తనిఖీలు ముమ్మరం



శ్రీకాకుళం క్రైమ్ : ఎన్నికల నేపథ్యంలో పోలీసులు వాహన తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. శనివారం రాత్రి నగరంలోని పొన్నాడ వంతెన వద్ద ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బలివాడ గణేష్ తమ సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహించారు.

పేద పిల్లల భవితకు పెట్టుబడి



వీధిబడి విద్యార్థి ఇప్పుడు బూట్లు వేసుకుని స్కూలుకు వెళ్తున్నాడు. చక్కటి యూనిఫారం తొడుక్కుని, బెల్టు పెట్టుకుని 'నాది గవర్నమెంట్ స్కూల్' అని గర్వంగా చెప్పుకుంటున్నాడు. ఒక పేజీ ఇంగ్లిష్ మరో పేజీ తెలుగులో రూపొందించిన సరికొత్త పుస్తకాలతో చదువుకుంటున్నాడు. ఇంగ్లిష్‌పై ఉన్న భయాన్ని ఇంటి వద్దే వదిలేశాడు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిరుపేద విద్యార్థులకు చేసిన అపురూప సాయమిది. బడి గంట కొట్టిన మొదటి రోజునే పిల్లల చేతికి విద్యా కానుక అందించి 'చదువు సంగతి మీరు చూసుకోండి.. ఖర్చుల సంగతి నేను చూసుకుంటా' అంటూ ఇచ్చిన ధైర్యమిది.



ఇక్కడ కనిపిస్తున్న విద్యార్థిని పేరు మూలి చాందిని. శ్రీకాకుళంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివింది. స్థానికంగా మహాలక్ష్మీనగర్‌కాలనీలో నివాసం ఉంటున్నారు. తల్లిదండ్రుల పేర్లు మూలి కోదండరావు, దమయంతి. విద్యార్థిని తండ్రి 2019లో గుండె నొప్పితో చనిపోయారు. చెల్లి కుసుమకుమారి మానసిక దివ్యాంగురాలు. తల్లి టైలరింగ్ చేస్తూ కుమార్తెను చదివిస్తోంది. వైఎస్ జగన్ సీఎం కావడంతో ఈమె చదువు సులువుగా సాగింది. చదువుకునేందుకు ఆర్థికంగా సహకరించేలా అమ్మ ఒడిని అందజేయడంతోపాటు రూపాయి ఖర్చు లేకుండా గత నాలుగేళ్లుగా చదువుకు అవసరమయ్యే 9 రకాల వస్తువులను జగనన్న విద్యాకానుక ద్వారా అందజేశారు. దీంతో ఆ నిరుపేద తల్లిపై భారం తగ్గింది. చాందిని లాగానే జిల్లాలో ఈ నాలుగేళ్లలో 9.88 లక్షల మంది విద్యార్థులు విద్యా కానుక అందుకున్నారు.

- విద్యార్థులకు తోడు 'జగనన్న విద్యా కానుక'
- ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఉచితంగా కిట్ల పంపిణీ
- నాలుగేళ్లుగా బడితెరిచిన రోజునే విద్యాకానుక అందజేత
- నాలుగేళ్లలో **9.88** లక్షల మంది విద్యార్థులకు రూ.**198.09** కోట్ల నిధులను ఖర్చు చేసిన జగనన్న ప్రభుత్వం



శ్రీకాకుళం న్యూకాలనీ:

పిల్లల చేతిలో కొత్త పుస్తకాలు పెట్టి, వేసు కోవడానికి మూడు జతల యూనిఫారాలు ఇచ్చి దానికి బెల్టు, సాక్సులను తోడుగా జోడించి, అవి పెట్టుకోవడానికి బ్యాగు సమకూర్చే మంచి మనసు ఎవరికి ఉంటుంది..? ఈ ప్రశ్నకు పిల్లలంతా ముక్తకంఠంతో చెప్పే ఒకే ఒక సమాధానం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి. జగనన్న విద్యా కానుకతో సీఎం వైఎస్ జగన్ వేలాది కుటుంబాలకు భారం తగ్గించారు. అంతే కాదు పిల్లల్లో ప్రభుత్వ బడుల పట్ల ఉండే చిన్న చూపును పోగొట్టారు. పాఠశాలలు, విద్యాలయాలు, రెసిడెన్షియల్ స్కూల్స్, వసతి గృహాలు ఇలా.. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ జగనన్న విద్యాకానుకను అందించారు.

సరికొత్త మార్పులు..

టీడీపీ హయాంలో చాలీచాలని యూనిఫారాలు, అందరికీ సరిపోని పాఠ్య పుస్తకాలతో ఇబ్బంది పడిన విద్యార్థులకు వైఎస్ జగన్ ప్రభుత్వం అండగా నిలిచింది. బడులు తెరిచిన రోజే విద్యాకానుకను అందిస్తూ వచ్చింది. వైఎస్ జగన్ ముందు వైఎస్ జగన్ తర్వాత అన్నట్టు ప్రభుత్వ బడులను ప్రక్షాళన చేసింది. 2020 నుంచి పాఠశాలలు పునః ప్రారంభమైన రోజునే విద్యార్థులకు జగనన్న విద్యా కానుక పేరిట 9 వస్తువులతో కూడిన కిట్లను అందజేస్తూ వస్తోంది.

జిల్లాలో జగనన్న విద్యాకానుక(జేవీకే) లబ్ధిదారులు

ఏడాది	జేవీకే లబ్ధిదారులు	ఖర్చు చేసిన నిధులు (రూ.ల్లో)
2020–21	2,49,405 (38 మండలాలు)	49.88 కోట్లు
2021–22	2,71,559 (38 మండలాలు)	54.31 కోట్లు
2022–23	2,75,334 (38 మండలాలు)	55.07 కోట్లు
2023–24	1,91,394 (30 మండలాలు)	38.83 కోట్లు
మొత్తం:	9,87,692	198.09 కోట్లు



జగనన్న విద్యాకానుక కిట్‌లోని వస్తువులు

జేవీకే కిట్‌లో 9 వస్తువులు..

శ్రీకాకుళం జిల్లాలో నాలుగేళ్లలో 9,87,692 (**9.88**లక్షల) మంది విద్యార్థులకు జగనన్న విద్యాకానుక(జేవీకే) కిట్లను రాష్ట్రప్రభుత్వం అందజేసింది. ఇందుకోసం రూ. **198.09** కోట్ల నిధులను ఖర్చు చేసింది. జేవీకే కిట్‌లో స్కూల్ బ్యాగుతోపాటు మూడు జతల చొప్పున యూనిఫాం క్లాత్‌లు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, బూట్లు, 2 జతల సాక్సులు, బెల్టు, వర్క్ బుక్స్, డిక్షనరీ ఇలా 9 వస్తువులను అందజేశారు. 2020, 21 ఏడాదిల్లో రెండేసి మాస్కులు కూడా పంపిణీ చేశారు. ఒకటో తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు రంగు, రంగుల బొమ్మలతో కూడిన పిక్టోరియల్ డిక్షనరీలను అందజేయగా, ఆరో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలను అందజేశారు.

రూపాయి ఖర్చు లేకుండా..



నేను శ్రీకాకుళం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివాను. అరసవల్లి సమీపంలో ఉంటున్నాం. తల్లిదండ్రులు ధనేశ్వరరావు, రత్నం. నాన్న పెయింటింగ్ పనికి వెళ్తుంటారు. గత నాలుగేళ్లగా జగనన్న విద్యాకానుక అందుకున్నాను. రెండు భాషల పాఠ్యపుస్తకాల ద్వారా తెలుగు, ఇంగ్లిష్ మీడియంలలో బుక్స్ ఇచ్చారు. చాలా బాగున్నాయి. మంచి క్వాలిటీతో కూడిన నోట్సులు, షూ, సాక్సులు, బ్యాగు, యూనిఫారాలు అందజేశారు.

– మీగడ నరేష్, 10వ తరగతి, శ్రీకాకుళం నగరం

బడి తెరిచిన రోజే కానుక..



గతంలో మాకు విద్యా సంవత్సరం మధ్యలో పాఠ్యపుస్తకాలు ఇచ్చేవారు. యూనిఫాం కూడా సరిపోయేది కాదు. కానీ మా జగన్ మామ సీఎంగా వచ్చాక బడి తెరిచిన రోజే ఎంతో మంచి క్వాలిటీతో కూడిన విద్యాకానుకను నాలుగేళ్లు ఇచ్చారు. బ్యాగ్, 3 జతల యూనిఫాం, షూలు, టై, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు చూస్తుంటే చాలా ఆనందంగా ఉండేది. సొంత పిల్లల కంటే బాగా చూసుకుంటూ.. శానిటరీ నాప్‌కిన్స్ కూడా ఉచితంగా ఇచ్చారు.

– కె.ఝాన్సీ, 10వ తరగతి, వజ్రపుకొత్తూరు

న్యూస్‌రీల్

సివిల్స్ విజేత వెంకటేశ్‌కు ఘనస్వాగతం



వెంకటేశ్ తల్లి దండ్రులు చంద్రరావు, రోహిణిలను అభినందిస్తున్న గ్రామపెద్దలు

జలుమూరు: సివిల్స్ విజేత బాన్న వెంకటేశ్‌కు స్వగ్రామంలో ఘన స్వాగతం లభించింది. ఆయన శనివారం తిరుపతి నుంచి స్వగ్రామం అల్లాడపేటకు వచ్చారు. తల్లిదండ్రులు రోహిణి, చంద్రరావులతోపాటు చిన్న కుమారుడు బాన్న వంశీ వెంకటేశ్‌ను మనసారా అభినందించారు. గ్రామ పెద్దలు కూడా వెంకటేశ్‌ను అభినందించారు. అల్లాడపేటకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ కల్యాణం చిన్నమ్మడు, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలకు పటిష్ట భద్రత

ఎచ్చెర్ల క్యాంపస్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈవీఎంలు భద్రపర్చే స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ కేంద్రాలకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ జీఆర్ రాధిక తెలిపారు. జిల్లాలో ఎనిమిది నియోజక వర్గాల స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ కేంద్రాలు చిలకపాలెంలోని శ్రీ శివానీ ఇంజినీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ కల్పించాల్సిన ఏర్పాట్లపై ఆమె శనివారం అధికారులతో చర్చించారు. ఎన్నికల సంఘం అధికారుల సూచనల మేరకు భద్రత ఉంటుందని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్‌లకు 24 గంటలు భద్రత ఉంటుందని అన్నారు. సీసీ కెమెరాలు, 24 గంటల విద్యుత్ సౌకర్యం వంటివి ఏర్పాటు చేస్తామన్నారు.

కంట్రోల్ రూమ్ పరిశీలన

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు, విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి నీనా నిగమ్, ఎన్నికల పరిశీలకులు కోమల్ జిత్ మీనా, శరవణకుమార్, నవీన్ కుమార్ సోనీలతో కలసి నూతన కలెక్టరేట్ సముదాయంలో ఏర్పాటు చేసిన జిల్లా ఎన్నికల నియంత్రణ (కంట్రోల్ రూమ్) కేంద్రాన్ని శనివారం సందర్శించారు. మీడియా మానిటరింగ్, మోడల్ కోడ్ కమిటీ, సోషల్ మీడియా, జిల్లా ఎక్స్‌పెండిచర్ కమిటీ, కంప్లైంట్స్, రిపోర్టింగ్, మీడియా సెంటర్ విభాగాలను పరిశీలించారు. కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్, ఎస్పీ జీఆర్ రాధిక వారికి ఆయా విభాగాలను పరిచయం చేసి, వాటి పనితీరును వివరించారు.

'మేమంతా సిద్ధం' విజయవంతం చేయండి

- వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు, నాయకులు వెంకటరెడ్డి, దువ్వాడ, తిలక్ తదితరులు

టెక్కలి: టెక్కలిలో ఈ నెల 24న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిర్వహించనున్న మేమంతా సిద్ధం బస్సు యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం టెక్కలిలో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టెక్కలిలో ముగింపు సభ సందర్భంగా నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజలంతా హాజరు కావాలన్నారు. టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయం ఖరారయ్యే విధంగా కార్యక్రమం జరగాలన్నారు. సమావేశంలో నియోజకవర్గ పరిశీలకుడు కాయల వెంకటరెడ్డి, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, టెక్కలి సర్పంచ్ జి.సుజాత, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు కె.అజయ్, కె.సతీష్, టి.పాల్గుణరావు, ఎస్.సత్యరాజ్, పీఏసీఎస్ చైర్‌పర్సన్ బి.మురళీ, సంతబొమ్మాళి ఎంపీపీ ఎం.రాజేశ్వరి, నాయ కులు చింతాడ గణపతి, వై.చక్రవర్తి, ఆర్.మల్లయ్య, డి.రమేష్‌కుమార్, వైస్ ఎంపీపీలు పి. రమేష్, ఎం.కిశోర్, ఎ.రామారావు, ఎం.అప్పారావు, ఎస్.హేమసుందర్‌రాజు, బి.తులసీరావు, పి.రవికుమార్‌రెడ్డి, పి.రాజా, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, భాస్కర్‌రెడ్డితో పాటు నాయకులు పాల్గొన్నారు.

ప్రచార ఖర్చులపై నిరంతర నిఘా



మాట్లాడుతున్న వ్యయ పరిశీలకులు నినా నిగమ్

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఎన్నికల ఖర్చులపై నిరంతర నిఘా ఉంచాలని ఎన్నికల వ్యయ ప్రత్యేక పరిశీలకులు, విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి నీనా నిగమ్ ఆయా నోడల్ ఏజెన్సీ అధికారులను ఆదేశించారు. జిల్లాలో వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణ, అలాగే సాధారణ ఎన్నికల సన్నద్ధతపై నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. జిల్లా ఎన్నికల పరిశీలకులు కోమల్ జిత్ మీనా, శరవణ కుమార్, నవీన్ కుమార్ సోనీలతో కలిసి ఆమె మాట్లాడారు. కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ తొలుత ఎన్నికల పరిశీలకునికి జిల్లాలోని వ్యయ పర్యవేక్షణ బృందాల పని తీరు గురించి వివరించారు. ఎస్పీ జీఆర్ రాధిక మాట్లాడుతూ ఎన్నికల కోసం చేసిన భద్రత ఏర్పాట్లను వివరించారు.

బృందాలు పనిచేస్తున్న తీరు గురించి నీనా నిగమ్ ఆరా తీశారు. ఇక్కడ ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. స్వతంత్ర్య అభ్యర్థులు సహా అందరి ప్రచార ఖర్చుల బుకింగ్ పై కూడా అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. బ్యాంకుల నుంచి జరిగే అనుమానాస్పద నగదు లావాదేవీలు, ముఖ్యంగా ఐదు లక్షలకు మించిన నగదు డిపాజిట్లపై, మద్యం షాపులకు వెళ్లే సరుకు రవాణాపై నిరంతర నిఘా ఉంచాలన్నారు.

ఓటు రహస్యం

హిరమండలం: ఓటు వేసే ప్రతి వ్యక్తి తాను ఎవరికి ఓటు వేశాడనే విషయాన్ని రహస్యంగా ఉంచాలి. ఓటు ఎవరికి వేస్తున్నామో పోలింగ్ స్టేషన్‌లో చెప్పకూడదు. ఈ నిబంధన పాటించకపోతే ఎన్నికల నియమావళి 49ఎం ప్రకారం సంబంధిత వ్యక్తిని ఓటు వేయనివ్వరు. సంబంధిత వ్యక్తికి అప్పటికే ఓటరు స్లిప్పు ఇచ్చి ఉంటే, ఆ స్లిప్పును తీసుకుని రద్దు చేస్తారు. ఎన్నికల పద్ధతి పాటించని కారణంగా అతడి పేరు ఎదుట ఓటు వేయనీయలేదు, నియమ భంగం జరిగింది అని సంబంధిత ఫారంలో రాసి పోలింగ్ స్టేషన్ ప్రిసైడింగ్ అధికారి సంతకం చేస్తారు.

2024 సమరం సన్నద్ధం

నామినేషన్ల పర్వం

మూడో రోజు 08

శ్రీకాకుళం పార్లమెంట్ స్థానం	0

అసెంబ్లీ స్థానాలు

పలాస	0
టెక్కలి	0
పాతపట్నం	0
శ్రీకాకుళం	1
ఆమదాలవలస	2
ఎచ్చెర్ల	0
నరసన్నపేట	4
ఇచ్ఛాపురం	1

శ్రీకాకుళం పాతబస్టాండ్: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలో మూడో రోజైన శనివారం ఆరుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇచ్ఛాపురంలో 1 (సుగ్గు చక్రవర్తి, ఇండిపెండెంట్), శ్రీకాకుళంలో 1(రాగోలు నాగశివ, జైభారత్ నేషనల్ పార్టీ), ఆమదాలవలసలో 2(సీపాన శ్రీనివాసరావు-భారత చైతన్య యువజన పార్టీ, బురిడి గౌరీశంకర్-జై భారత్ నేషనల్ పార్టీ), నరసన్నపేటలో 4 (బగ్గు రమణమూర్తి-టీడీపీ(2 సెట్లు), బగ్గు సుగుణమ్మ-టీడీపీ(2 సెట్లు) నామినేషన్లు దాఖలయ్యాయి.

క్లుప్తంగా

ఉద్దానంలో ఎలుగు కలకలం



వంకులూరు రోడ్డుపై సంచరిస్తున్న ఎలుగు బంటి

వజ్రపుకొత్తూరు రూరల్: ఉద్దాన ప్రాంతం వంకులూరు గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి ఎలుగుబంటి కలకలం రేపింది. ఇటీవల అనకాపల్లి, ఎం.గడూరు, గంగువాడలో జరిగిన ఎలుగు దాడులు మరవకముందే వంకులూరులో ఎలుగు సంచరించడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఒకవైపు మండుతున్న ఎండలు, ఉక్కపోతతో ఇబ్బంది పడుతుంటే మరో వైపు ఎలుగు దాడులు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీవనాధారమైన జీడి పంట సేకరణ కోసం తోటలకు వెళ్లాల్సిన సమయం కావడంతో ఎలుగు సంచారంతో వణికిపోతున్నారు. అత్యవసర పరిస్థితిలో ప్రయాణం చేయాలన్నా, ఉక్కపోత నుంచి కాస్త ఉపశమనం పొందేందుకు ఆరుబయట కాసేపు సేద దీరాలన్నా ఎలుగు సంచారం వల్ల భయం తప్పడం లేదని ఆందోళన చెందుతున్నారు. అటవీశాఖాధికారులు స్పందించి ఎలుగుల సంచారాన్ని నియంత్రించాలని ఉద్దాన ప్రజలు కోరుతున్నారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థినికి రూ.19 లక్షల ప్యాకేజీ



శ్వేతాబాయ్‌ను అభినందిస్తున్న అధికారులు

ఎచ్చెర్ల క్యాంపస్: శ్రీకాకుళం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) ఇంజినీరింగ్ చివరి ఏడాది విద్యార్థిని శ్వేతాబాయ్ రూ.19 లక్షలు వార్షిక ప్యాకేజీకి ఎంపికైంది. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసి ఇంటర్వ్యూకు హాజరైన ఈమె ప్రతిభ ఆధారంగా సినోప్సిస్ కంపెనీలో ఉద్యోగం సాధించింది. శ్రీకాకుళం ఆర్జీయూకేటీ క్యాంపస్‌లో 2018లో ప్రీ యూనివర్సిటీ కోర్సులో చేరి ప్రస్తుతం చివరి చదువుతోంది. ఈ సందర్భంగా విద్యార్థిని ఎస్ఎంపురం ఆర్జీయూకేటీ క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కొక్కిరాల వెంకట గోపాల ధన బాలాజీ, పరిపాలన అధికారిముని రామకృష్ణ శనివారం అభినందించారు. విద్యార్థులు మంచి ప్యాకేజీలతో కొలువు సాధించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతిష్టాత్మక గేట్ పరీక్షలో సైతం ఇక్కడి విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారని తెలిపారు.

కాశ్మీరు నుంచి కన్యాకుమారికి పాదయాత్ర



పాదయాత్ర చేస్తూ కంచిలి చేరుకున్న శివకరణ్ సింగ్

కంచిలి: దేశ సరిహద్దులో సైనికులు చేస్తున్న త్యాగాలకు గుర్తుగా, వారికి దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలంతా మద్దతు తెలపాలని కోరుతూ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి పాదయాత్ర చేస్తున్నట్లు దేశ్‌భక్తి శివకరణ్ సింగ్ తెలిపారు. పాదయాత్ర చేస్తూ శనివారం సాయంత్రానికి కంచిలి చేరుకోగా స్థానిక వ్యాపారి పూనా శ్రీకాంత్ ఆశ్రయం కల్పించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శివకరణ్ సింగ్ 2022 మార్చి 25న తన రాష్ట్రం నుంచి బయలుదేరి 2022 నవంబర్ 30న కాశ్మీర్ చేరుకున్నారు. అక్కడి నుంచి కన్యాకుమారికి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరిహద్దు సైనికులకు అందరి మద్దతు కావాలని, దేవీ అనుగ్రహం కూడా ఉండేలా చూడాలని ప్రార్థిస్తున్నానని చెప్పారు. 2009లోనూ పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు.

ఇచ్ఛాపురం డిగ్రీ కళాశాలలో నాక్‌బృందం పరిశీలన



నాక్‌బృందంతో కళాశాల సిబ్బంది

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో నాక్ బృందం చైర్మన్ డాక్టర్ పరమేంద్ర బాజ్‌పాయ్, సభ్యులు జయ్‌దీప్ చౌదరి, హరిదాస్ విదాతే పర్యటించారు. కళాశాలలో విద్యా ప్రమాణాలు, విద్యార్థులు సాధించిన విజయాలు, సంఘసేవ, స్వచ్ఛంద సేవ, పరిశీలన అంశాలు, కళాశాల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మరుగుదొడ్లు, ఇతర కళాశాలతో ఎంఒయూ, కెరీర్ గైడెన్స్ తదితర అంశాలపై ఆరా తీశారు. గతంలో నాక్–సి గ్రేడ్ లభించగా, ప్రస్తుతం మరింత మెరుగైన గ్రేడ్ దక్కే అవకాశముందని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అధ్యాపక సిబ్బంది శివకుమార్, సంతోష్‌కుమార్, నాగేశ్వరరావు, దుర్యోధన, రాజేంద్ర త్రిపాఠి, బృందావన్ వరప్రసాద్ పాల్గొన్నారు.

ప్రచార పర్వం



అశేష జనం పోలాకి: గుప్పెడుపేటలో మత్స్యకారులతో మాట్లాడుతున్న నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



అభివాదం కాశీబుగ్గ: చినబడాంలో ప్రజలకు అభివాదం చేస్తున్న డాక్టర్ సీదిరి అప్పలరాజు



ఆసరా పాతపట్నం: బూరగాంలో వేతనదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆనందం కవిటి: పెద్దకర్రివానిపాలెంలో ఎన్నికల ప్రచారంలో ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ

ప్రచారాలు జోరందుకున్నాయి. విజయమే లక్ష్యంగా అభ్యర్థులు ముమ్మర ప్రచారం సాగిస్తున్నారు. విలువైన ఓటును తమకే వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. శనివారం జిల్లా వ్యాప్తంగా ప్రచారం పర్వం కొనసాగించారు.

– సాక్షి నెట్‌వర్క్

విశ్వసనీయ నాయకుడు మంత్రి ధర్మాన

- వైఎస్సార్‌సీపీకి మద్దతు ప్రకటించిన విశ్రాంత ఉద్యోగులు



ఏకగ్రీవ తీర్మానం చేస్తున్న విశ్రాంత ఉద్యోగులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ):

శ్రీకాకుళం నియోజకవర్గం నుంచి మరోసారి ధర్మాన ప్రసాదరావు విజయానికి కృషి చేయాలని విశ్రాంత ఉద్యోగులు ఏకగ్రీవంగా నిర్ణయించారు. శ్రీకాకుళం నగరంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. పలు ప్రభుత్వ విభాగాల్లో పనిచేసి, అనేక ఎన్నికల అనుభవాలు గల సీనియర్లు కూడా ప్రత్యేకంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ రెవెన్యూ మంత్రి స్థాయిలో ధర్మాన ఉన్నా ఏ ఒక్క అధికారిని, ఉద్యోగిని ఇబ్బంది పెట్టలేదని గుర్తు చేసుకున్నారు. వ్యక్తిగతంగా, రాజకీయంగా ఆయన జీవితం విలువలకు కట్టుబడి ఉందన్నారు. ఎన్నుకున్న ప్రజల నమ్మకాన్ని ఏనాడూ వమ్ము చేయలేదని, నియోజకవర్గాన్నే కాకుండా, జిల్లా శాశ్వత అభివృద్ధికి చేసిన కృషి గత పాలకులెవ్వరు చేయలేదని పలు ఉదాహరణలతో వివరించారు. నీతివంతమైన వ్యక్తిత్వంతో భావితరాలకు ఆదర్శంగా నిలిచిన గొప్ప నాయకుడు ధర్మాన ప్రసాదరావు అని పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలన్నీ పౌరులకు అందేలా, దేశానికే రోల్ మోడల్ వంటి ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ భవనాలను నిర్మించడం అభినందనీయమన్నారు. అసెంబ్లీలో, ఇతర వేదికలపై ఆయన చేసిన ప్రసంగాలు శ్రీకాకుళానికి కీర్తి ప్రతిష్టలు సంపాదించి పెట్టాయని చెప్పారు. ఇటువంటి నాయకత్వం సమాజానికి అవసరమని, మరోసారి ఆయనకు అండగా నిలబడి, భారీ మెజార్టీతో గెలిపించాలని నిర్ణయిస్తూ విశ్రాంత అధికారి సురంగి మోహన్‌రావు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

కొండంత బలం

అధికారిగా, ఉద్యోగిగా, వ్యక్తిగా సమాజానికి ఎన్నో సేవలు అందించి, ఎన్నో అనుభవాలతో అపారమైన జ్ఞానాన్ని సంపాదించిన పెద్దలు, శ్రేయోభిలాషులు ఒక దగ్గరకు చేరి ఏకగ్రీవంగా తనకు మద్దతు ప్రకటించడం గొప్ప బలాన్ని ఇచ్చింది. ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించడం జీవితంలో మర్చిపోలేని ఘట్టం. మీ ఆశలకు, ఆకాంక్షలకు భంగం లేకుండా మరింత గర్వపడేలా పనిచేస్తా.

– మంత్రి ధర్మాన ప్రసాదరావు

వడదెబ్బకు మూగజీవాలు విలవిల



కాశీబుగ్గ డెంకివీధిలో వడదెబ్బకు గురైన హర్యానా జాతి ఆవు

కాశీబుగ్గ: మండుటెండలు జనంతో పాటు మూగజీవులు సైతం ఇబ్బందులు పడుతున్నాయి. ఎండలకు భయపడి పెంపకందారులు బయట మేతకు తీసుకెళ్లేందుకు కూడా వెనుకాడుతున్నారు. పశువుల శాలలో ఉంచుతున్నా అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బకు గురవుతున్నాయి. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో 10వ వార్డు డెంకివీధిలో బమ్మిడి లవకుమార్ రూ.70 వేలుతో కొనుగోలు చేసిన హర్యానా బ్రీడ్ ఆవు శనివారం వడదెబ్బకు గురై ప్రాణాపాయ స్థితికి చేరుకుంది. పశువైద్య సిబ్బంది వచ్చి పరిశీలించినా కోలుకునే స్థితి లేకపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.

వైఎస్సార్‌సీపీలోకి వెల్లువలా చేరికలు



కాశీబుగ్గ: కాంగ్రెస్ కోర్ కమిటీ సభ్యులకు స్వాగతం పలుకుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోర్ కమిటీ సభ్యులు సాసుమాను శ్యామ్, నగిరి అప్పారావు, సుక్క కృష్ణారావు, సీహెచ్ నారాయణ, పి.చిరంజీవులు, బోకర చిన్నారావు, శ్రీను, వెంకటరావు, మధు, సన్యాసి ఆఫ్పో, తెప్పల లక్ష్మణరావు, నగిరి దాసు, ఈశ్వరరావు, తెప్పల శ్యాంసుందర్, సంజీవరావు తదితరులు శనివారం వైఎస్సార్ సీపీలో చేరారు. పలాసలో మంత్రి సీదిరి అప్పలరాజు తన క్యాంపు కార్యాలయం వద్ద వీరికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మందస మండల పార్టీ అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, నిరాకర్, హేమంత్, ఉమాశంకర్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: మందస మండలం కొండలోగాం పంచాయతీ చాపరాయి, జన్నివీధి, ఇంద్రాడ వీధి, చింతచెట్టు వీధికి చెందిన సుమారు 90 కుటుంబాలు శనివారం మంత్రి సీదిరి అప్పలరాజు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారిలో దుర్యోధన, జోగారావు, లక్ష్మణరావు, నర్సింహులు, దుడుస్తి, శ్రీనివాస్, హరికృష్ణ, కళ్యాణ్, భువనేశ్వర్ రావు, కామేష్, సంతోష్, దివాకర్, పూర్ణచంద్రరావు, గోపాల్, మాధవరావు, గణేష్, నరేష్, సింధు, విశ్వనాథ్, బాలాజీ, సన్యాసిరావు, మహేష్, నారాయణ, మాధవరావు, జగపతి, సుభాష్ హేమంత్, జంగమయ్య, ఆదినారాయణ, కిరణ్, రామారావు, ప్రియాంక, నర్సమ్మ, పారమ్మ, లక్ష్మీ, ముత్యాలు, కుమారి, మహాలక్ష్మీ, జానకమ్మ, జయమ్మ, సరోజినీ, సునీత, పార్వతి, గున్నమ్మ, గౌరమ్మ, కాంతమ్మ, సాయమ్మ, పుణ్యావతి, రాజుకుమార్, జోగేశ్వరరావు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సూర్యారావు, జెడ్పీటీసీ చంద్రమ్మ, బాలకృష్ణ, బృందావన్, డుంబురు, సర్పంచ్ వనితా నాగేష్, ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు.

పాతపట్నం: ఎమ్మెల్యే రెడ్డి శాంతి సమక్షంలో మెళియాపుట్టి మండలం చీపురుపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో నందిగాం ఉమాశంకర్, నందిగాం కృష్ణ, నెయ్యిల మోహన్, అంబాల బాలాజీ, బొడ్డు భీమరాజు, దాసరి చంటిలతో పాటు 25 కుటుంబాల వారు ఉన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు ఉర్లాన బాలరాజు, పార్టీ మండల అధ్యక్షుడు యోగి, నాయకులు బైపోతు ఉదయ్‌కుమార్, ఉర్లాన రవికుమార్, జయ మునిరావు, శ్రీనివాసరావు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం/ఎచ్చెర్ల: ఎచ్చెర్ల మండలం పూడివలస గ్రామానికి చెందిన 11 టీడీపీ యాదవ కుటుంబాలు శనివారం వైఎస్సార్ సీపీలో చేరాయి. ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి పార్టీలోకి అహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కంచి అప్పన్న, నక్కన శ్రీను, రమణ, కంచి గిరిబాబు, లండ వెంకటేష్, ఢిల్లీ, కలగ అప్పారావు, నక్కాన ఢిల్లీశ్వరరావు, యడ్ల సూరిబాబు, లండ వసంత, నక్కాన గోపి ఉన్నారు. రణస్థలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల జెడ్పీటీసీ బల్లాడ హేమామాలిని రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సనపల నారాయణరావు, బల్లాడ జనార్దన రెడ్డి, పూడివలస సర్పంచ్ జరుగుళ్ల కృష్ణారావు, నాయకులు సీపాన యర్రంనాయుడు, సూరాడ అప్పారావు, సీపాన పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.



పలాసలో మంత్రి అప్పలరాజు సమక్షంలో పార్టీలో చేరిన కొండలోగాం గ్రామస్తులు



పాతపట్నం: వైఎస్సార్‌సీపీలోకి చేరిన నాయకులకు కండువా వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పార్టీలో చేరిన పూడివలస టీడీపీ కార్యకర్తలకు కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

కొత్తకొత్తగా..!

మత్స్యకార గ్రామం కొత్తపేటలో అభివృద్ధి బాటలు	డీబీటీ ద్వారా రూ.6,49,71,606 లబ్ధి	నాన్ డీబీటీ ద్వారా రూ.58,31,749 మేర ప్రయోజనం





వజ్రపుకొత్తూరు: పలాస నియోజకవర్గంలోని వజ్రపుకొత్తూరు మండలం కొత్తపేట పూర్తి మత్స్యకార గ్రామం. సెంటు భూమి కూడా లేని వీరికి సముద్రంలో చేపల వేటే ఆధారం. లేకుంటే ఉపాధి కోసం విదేశాలకు, కాండ్లా, గుజరాత్ వంటి ప్రాంతాలకు వలసపోవాలి. టీడీపీ పాలనలో పైసా సాయం అందక కొత్తపేట గ్రామస్తులు నిత్యం వలస బాటపట్టేవారు. వైఎస్సార్‌సీపీ వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. మంత్రి సీదిరి అప్పలరాజు వెన్నుదన్నుగా నిలవడంతో కొత్తపేటను అభివృద్ధి బాట పట్టించారు. గ్రామానిక వెళ్లే ప్రధాన రహదారి శిథిలం కావడంతో ఎన్‌పీ రోడ్డు నుంచి కొత్తపేట వరకు 3.50 కి.మీ మేర రూ.70 లక్షలతో బీటీ రహదారి నిర్మించారు. గ్రామ సచివాలయాల సముదాయం, నాడు–నేడు కింద పాఠశాలల అభివృద్ధి, పింఛన్లు తదితర సంక్షేమ పథకాలు, అభివృద్ధితో కొత్తపేట రూపురేఖలు సమూలంగా మారడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



రూ. 38.12 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం

ప్రత్యక్ష నగదు బదిలీ(డీబీటీ)

పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	చేకూరిన లబ్ధి
జగనన్న అమ్మ ఒడి	214	రూ. 88,80,722
జగనన్న విద్యా దీవెన	123	రూ. 18,97,972
జగనన్న వసతి దీవెన	119	రూ. 12,03,347
వైఎస్సార్ మత్స్యకార భరోసా	277	రూ. 58,40,000
వైఎస్సార్ పెన్షన్ కానుక	964	రూ. 46,74,750
వైఎస్సార్ చేయూత	198	రూ.1,27,08,764
వైఎస్సార్ ఆసరా	499	రూ.1,77,62,432
వైఎస్సార్ సున్నా వడ్డీ	570	రూ.9,69,574
వైఎస్సార్ కళ్యాణమస్తు	02	రూ.1,00000
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	73	రూ.37,95,108
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	37	రూ.2,63,721
ఇళ్ల నిర్మాణం	33	రూ.48,35,776
వైఎస్సార్ బీమా	04	రూ. 7,00000
వైఎస్సార్ వాహన మిత్ర	10	రూ. 4,00000
జగనన్న చేదోడు	09	రూ. 4,50,000
జగనన్న తోడు (వడ్డీ)	42	రూ. 20,470
పరోక్ష ప్రయోజనాలు(నాన్ డీబీటీ)		
జగనన్న విద్యా కానుక	186	రూ.13,20,972
8వ తరగతి ట్యాబ్‌లు	17	రూ. 2,24774
జగనన్న తోడు (రుణాలు)	120	రూ. 2,82,234
జగనన్న గోరుముద్ద	201	రూ. 19,91,307
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	132	రూ. 60,416



సుందరంగా నిర్మించిన విలేజ్‌హెల్త్‌క్లినిక్



రూపురేఖలు మారిన ప్రాథమికోన్నత పాఠశాల



కొత్తపేటలో రూ.70 లక్షలతో నిర్మించిన బీటీ రహదారి